**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 11.08.2024** **సమయం 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. అధిక దిగుబడినిస్తూ , ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకోగలిగే పోషకవిలువలు గల 109 రకాల వంగడాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో విడుదల చేశారు.
2. ప్రతి ఏటా 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు.
3. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర గురించి యువతకు అవగాహన కల్పించాల్సిందిగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
4. జూన్ లో వాయిదా పడ్డ నీట్ పిజి ప్రవేశ పరీక్ష 2024 ఈ రోజు జరిగింది.

**PM CROPS:**

అధిక దిగుబడిని స్తూ, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకోగలిగే పోషకవిలువలు గల 109 రకాల వంగడాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థలో విడుదల చే శారు. విడుదల చేసిన 109 రకాల్లో 34 పొడి పంటలు , 27 ఉద్యాన పంటలు కలిపి 61 పంటలు ఉన్నాయి. ఈ పొడి పంటల్లో పప్పు ధాన్యాలు, పశుగ్రాస పంటలు, నూనెగింజలు, పప్పుధాన్యాలు, చెరకు, పత్తి, నార వంటి ఇతర పంటలతో సహా వివిధ తృణధాన్యాల విత్తనాల ను విడుదల చే శారు. ఉద్యానవన పంటల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, దుంపలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ మొక్కలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల విలువ జోడింపు ఆవశ్యకత గురించి ప్రస్తావించారు

**(NSD)**

**ఉత్తమ్ – సీతారామ ప్రాజెక్టు:**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయి ట్రయల్ రన్ ఈ రోజు ప్రారంభమైంది. ములకలపల్లి మండలం పూసుగూడెం లో, కమలాపురంలలో ప్రాజెక్టు పంపు హౌజ్ మోటార్ల ట్రయల్ రన్లను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి జలాలకు ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మట్లాడుతూ   ఈ నెల 15 వ తేది  న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టును ప్రారంభిస్తార   ని తెలిపారు. ప్రతి ఏటా 6 లక్షల ఎకరాలకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ముందుకు కదులుతుందని అన్నారు. 2026 ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు కింద ప్రతి ఎకరాకు నీటిని అందిస్తామని చెప్పారు.

(NSD)

**ADD – UTTAM:**

అలాగే ఆగస్టు 15 న వైరాలో నిర్వహించే భహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1 లక్ష 50 వేల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

BYTE

(BCM)

**కిషన్ రెడ్డి:**

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ రోజు   తిరంగ ర్యాలీని  హైదరాబాద్ లోని రాంనగర్ చౌరస్తాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ    ,  భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను యువతకు భోదిస్తూ దేశ సమైక్యతా సమగ్రతలను కాపాడవలసిందిగా ప్రజలకు విజ్నప్తి చేశారు.      తిరంగ ర్యాలీలో ప్రజ   లందరూ ఉత్సాహంగా పాల్గొ  నాలని    ప్రతి ఒక్కరూ   తమ  ఇళ్లపై జాతీయ పతాకాన్ని

ఎగురవేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రను నిర్వహిస్తున్నట్టు కిషన్ రెడ్డి తెలిపారు.

(మహేష్)

**బండి సంజయ్:**

సాహసోపేత నిర్ణయాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరాఫ్ అడ్రస్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ రోజు ఆయన కరీంనగర్ లోని రేకుర్తి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో జరిగిన ఫ్రెషర్స్ డే లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్యంలో, నావికా దళంలో, వైమానిక దళంలో పని చేయడం అంటే దేశం కోసం పనిచేయడమేనని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో ప్రవేశ పెట్టిన అగ్నిపథ్ పథకంపై  విపక్షాలు రాద్ధాంతం చేయడాన్ని విమర్శించారు. అనంతరం కరీంనగర్ జిల్లా మానుకొండూర్ నియోజక వర్గం తిమ్మాపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

**(పిటిసి - కరీంనగర్)**

**యాడ్ - బండి సంజయ్:**

మానుకొండూర్ లోని రైతు ప్రగతి పరస్పర వ్యవసాయ సహకార సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన ఇటేబుల్ టీ కప్స్ పరిశ్రమను కూడా బండి సంజయ్ ప్రారంభించారు.

(పిటిసి-కరీంనగర్)

**NEET:**

ఈ రోజు నీట్ పిజి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. కంప్యూటర్ ఆధారిత ఈ ప్రవేశ పరీక్షను 2 షిఫ్టుల్లో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించింది. ఈ పరీక్షకు 2 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. జూన్ లో నిర్ధారిత తేదీన పరీక్ష జరగడానికి ఒక్క రోజు ముందు వాయిదా పడింది.

**(NSD)**

**SUSPENSION:**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ సామాజిక ఆసుప్రతిలో గడువు తీరిన మందులను వినియోగించిన ఘటనలో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. మరో ఐదగురు ఉద్యోగులకు మెమో జారీ చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

(పిటిసి)

**BHATTI:**

పట్టుదల ఉంటే విజయం ఎలా సాధించగలరో అన్నదానికి సినీ నటుడు మోహన్ బాబు జీవితమే ఒక ఉదాహరణ అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఈ రోజు చంద్రగిరిలోని మోహన్ బాబుకు చెందిన శ్రీ విద్యానికేతన్ విశ్వ విద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

అంతకు ముందు భట్టి విక్రమార్క తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించు కొని స్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు.

**(DESK)**

**గోల్డ్:**

ఒక కోటిరూపాయలకు పైగా విలువైన 1390 గ్రాముల బంగారాన్ని అక్రమంగా తీసుకువస్తున్న ప్రయాణికుడిని నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు స్వాధీనపరుచుకున్నారు. మొన్న దుబాయ్ నుండి హైదరాబాద్ చేరుకున్న ఈ ప్రయాణికుడుని డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. అతని ఎడమ కాలి షూలోనూ, బ్యాగులోను బంగారాన్ని దాచిపెట్టినట్లు గుర్తించారు.

(PN)

**NLG-PLANTS:**

వనమహోత్సవంలో భాగంగా నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం అవంతిపురంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో కర్మాగారాలు ఉన్నందున కాలుష్య నివారణకు మొక్కలు నాటవలసిన అవసరం ఉందని అన్నారు.

(పిటిసి-నల్గొండ)

**మాస్ సూస్:**

తెలంగాణలో నైరుతి రుతుపవనాల ప్రభావం సాధారణంగా ఉంది. రానున్న వారం రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం తెలిపింది.

(డెస్క్)

**KAVITHA:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలులో జుడిష్ కస్టడీలో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్ సి కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై సుప్రీం కోర్టు రేపు విచారించనుంది. జస్టిస్ బిఆర్ గవయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్ లతో కూడిన వినభ్య ధర్మాశన ఈ కేసును విచారించనుంది. కల్వకుంట్ల కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టోరేట్ మార్చి 15 న అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఏప్రిల్ 11న అరెస్టు చేశాయి.

**(DESK)**

**KTR:**

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయంతో రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ , అప్పుల ఊబిలో కూరుకుపోయిందని , క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో

సమానం అంటూ హాస్యాస్పద ప్రకటనలు చేయడం ముఖ్యమంత్రికి తగదని ఆయన తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అశ్వస్పష్టత వైఖరి వలన చాలా సంస్థలు రాష్ట్రాన్ని వీడుతున్నాయని ఆయన అన్నారు. కెయిర్న్ టెక్నాలజీ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్ కు వెళ్లిపోయిందని, కార్నింగ్ సంస్థ తమ ప్లాంట్ను చెన్నైకి తరలించిందని ఇప్పుడు అమర రాజా కూడా రాష్ట్రం నుంచి వెళ్లిపోతానని చెబుతోందని, తెలంగాణ బ్రాండ్ కు ఇది తీవ్ర నష్టం చేస్తుందని కె టి ఆర్ హెచ్చరించారు.

**(DESK)**



**PM- CROPS**: Prime Minister Narendra Modi today released 109 high-yielding, climate-resilient, and bio fortified crop varieties at the India Agricultural Research Institute in New Delhi. The 109 varieties of 61 crops include 34 field crops and 27 horticultural crops. Among the field crops, seeds of various kinds of cereal including millets, forage crops, oilseeds, pulses, sugarcane, cotton, fibre, and other potential crops were released. The horticultural crops will cover different varieties of fruits, vegetables, plantation crops, tubers, spices, flowers, and medicinal plants. On the occasion, the Prime Minister stressed on the significance of value addition in agriculture. Prime Minister suggested that krishi Vijnan Knowledge Centers should proactively inform farmers about the benefits of the new varieties being developed every month to enhance awareness about their benefits. Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan said that today is a historic day for farmers as the 109 varieties of 65 crops which have been released will help increase farmers' income, enhance production and reduce costs. Chouhan said that the seeds of these crops are climate-friendly and can yield good crops even in adverse weather. He also informed that these varieties are rich in nutrition. (NSD)---17

**KTR**: BRS Working President K. T. Rama Rao has accused Chief Minister Revanth Reddy of damaging Telangana's brand image with his statements. He criticized Revanth Reddy's comments comparing Telangana, a state with the highest per capita income and revenue surplus in the country, to one drowning in debt and likening it to cancer patients, calling these statements ridiculous and unbecoming of a Chief Minister. In his post on X, He mentioned that many companies are leaving the state due to uncertainty about the present government's stance. He cited examples such as Cairn Technology moving to Gujarat, Corning shifting its plant to Chennai, and now Amara Raja also threatening to leave, warning that this would seriously damage Telangana's brand. (DESK)---10
---27



**NEET**: NEET-PG Entrance Examination 2024 was conducted today. The National Board of Examinations in Medical Sciences has conducted the examination in two shifts in Computer-Based Test mode. Over two lakh students were appeared in the entrance examination. The exam was postponed in June, a day ahead of the scheduled date of examination. The decision was taken in the wake of allegations regarding the integrity of certain competitive examinations. (NSD)—6

**RAILWAY**: In the South Central Railway zone, construction on six railway projects in the Telangana region is set to begin soon. Railway officials have estimated that these projects will cost approximately 26,000 crore rupees. As part of these new projects, a new railway line will be constructed between Pandurangapuram and Malkangiri in Odisha, passing through Bhadrachalam. This railway line will cover a distance of 170 kilometers, with an estimated cost of 7,383 crore rupees. The work on this project is expected to start within the next two months. Additionally, new railway lines covering 296 kilometers between Dornakal and Gadwal, 105 kilometers between Dornakal and Miryalaguda, 228 kilometers between Umdanagar and Jaggayyapet, 207 kilometers connecting Ramagundam and Manuguru, and 316 kilometers linking Nagulapalli, Nizamabad, and Adilabad are also expected to commence soon, according to officials.(DESK)---12

**BHATTI**: Telangana Deputy Chief Minister Mallu Bhatti Vikramarka stated that the life of film actor Mohan Babu is a testament to how determination can lead to success. Mallu Bhatti Vikramarka attended the convocation ceremony of Sri Vidyanikethan University, owned by Mohan Babu, in Chandragiri as the chief guest. Earlier in the morning, Bhatti Vikramarka participated in the Suprabhata Seva of Lord Venkateswara at Tirumala temple.(DESK)—6
---51



**KAVITHA**: The Supreme Court will hear the bail petition filed by BRS MLC Kalvakuntla Kavitha, who is currently in Tihar Jail in connection with the Delhi liquor scam case, tomorrow. The case will be heard by a two-judge bench comprising Justice B.R. Gavai and Justice K.V. Viswanathan. Kavitha was arrested by the Enforcement Directorate on March 15 and by the CBI on April 11. (DESK)--5

**BANDI SANJAY**: Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, stated that Prime Minister Narendra Modi is care of address for daring decisions. Bandi Sanjay attended the 'Fresher’s Day' event of the Delhi Defence Academy in Rekurthi, Karimnagar, as the chief guest. Speaking on the occasion, he said that serving in the Army, Navy, or Air Force is equivalent to serving the nation. Sanjay criticized the opposition for making a lot of noise when the Prime Minister, with great foresight, introduced the Agnipath scheme. Bandi Sanjay also attended the inauguration ceremonies for the CC roads undertaken with National Employment Guarantee Scheme funds in Thimmapur, in Manakondur constituency of Karimnagar district. On this occasion, several ASHA workers, under the Telangana ASHA Workers Union, met Bandi Sanjay and presented a memorandum requesting him to put pressure on the state government to resolve their issues. Bandi Sanjay promised to make every effort to resolve the problems faced by ASHA workers. PTC KARIMNAGAR---13

**UTTAM- SEETARAMA**: The trial run of two pump house motors of Sitarama project in Bhadradri Kothagudem district was successful. Irrigation Minister Uttam Kumar Reddy switched on the project pump house at Poosugudem in Mulakalapalli mandal and inaugurated it. Ministers Tummala Nageswara Rao

Ponguleti Srinivas Reddy, who participated in the event, performed special pujas to the Godavari waters. Speaking on the occasion, Minister Uttam Kumar Reddy said, Chief Minister Revanth Reddy will inaugurate the Sitarama project on 15th of this month. He said that Government is moving forward with the resolve to irrigate 6 lakh acres of land every year. He also said that water will be supplied to every acre of Sitarama project ayacut by August 15, 2026, **BYTE ( For TELUGU)**

-



**ADD UTTAM**: Uttam Kumar Reddy also stated that loans ranging from 1.5 lakhs to 2 lakhs will be waived by the Chief Minister from the public meeting venue to be held in Wyra on August 15.

**GOLD**: Sleuths of the Directorate of Revenue Intelligence (DRI) Hyderabad zone seized 1390 grams of gold worth more than Rs 1 crore from a passenger who was trying to smuggle it through the RGI Airport. DRI officials intercepted a passenger who had arrived from Dubai on Friday. On scanning of the passenger's shoes and his backpack, two yellow coloured large metal bars in the shape of battery were found concealed, one in his left shoe and the other one in his back pack. A yellow coloured metal chain was also recovered," DRI officials informed. (PN)---7

-

**NLG- PLANTS**: As part of the Vanamahotsava, Nalgonda District Collector C. Narayana Reddy and local MLA Bathula Lakshmareddy planted saplings today in Avanthipuram in Miryalaguda town. On this occasion, the Collector mentioned that since there are many industries in the Miryalaguda area, there is a need to plant a large number of saplings to prevent environmental pollution caused by the industries .(PTC)---5

**KISHAN REDDY:** Union Minister G. Kishan Reddy today launched Tiranga rally at Ramnagar chowrasta in Hyderabad speaking to media on this occasion he urged people to protect the country's integrity and national unity while educating the youth about the history of India's independence struggle. Kishan Reddy also appealed to Telugu people actively participate in Tiranga yatra and urged everyone to hoist national flags at their homes. He said that Bharatiya Janata Yuva morcha will organize Tiranga rally and Tiranga yatra across the country. MAHESH-7

**MONSOON:** South west monsoon has been normal over Telangana light to moderate rain or thunder showers is likely to occur at isolated places over the state during next 7 days. DESK

-



**DAMODARA** State Medical and Health Minister Damodar Raja Narasimha was the chief guest at the swearing-in ceremony of Madanapuram Agricultural Market Committee at Devarakadra in Wanaparthy district. Pallapaga Prashanth was sworn in as the new chairman of the Agriculture Market Committee, Tirupati Reddy as the vice-chairman and other committee members. Speaking on the occasion, Minister Damodar Rajanarasimha said that about 75 trauma centres, mobile cancer screening vehicles, a dialysis centre within 20 km, and a primary health centre within 12 to 15 km will be set up in the state and medical health staff will be made available. (PTC)---8

-

**HEADLINES**:

1. Prime Minister Narendra Modi today released 109 high yielding climate resilient crop verities at Indian Agricultural Research Institute in New Delhi.
2. Irrigation Minister Uttam Kumar Reddy said that State Government is moving forward with the resolve to irrigate 6 lakh acres of land every year.
3. Union Minister G. Kishan Reddy asked people to educate the youth about the history of India’s Independence.
4. NEET PG Entrance Examination 2024 which was postponed in June is conducted today.

-

**ORDER:**– PM CROPS – UTTAM – ADD UTTAM (**SOUND BYTE TELUGU**) – KISHAN REDDY – BANDI SANJAY –

**----BREAK----**

NEET UG – KAVITHA – BATTI – KTR – RAILWAY – GOLD – NLG PLANTS - MONSOON- OTHER ITEMS IF ANY……